
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు 8

## ఒంగోలులో దామచర్ల పర్యటన

14, 15 డివిజన్లలోని కుటుంబ సాధికార సభ్యులతో సమావేశం


8 లో...

## ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### సీఎం రిలీఫ్ చెక్కులు అందజేసిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : సీఎంఆర్ఎఫ్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం నాడు తూర్పునాయుడు పాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా




ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు

### రెండు రోజులు పాటు హెూమాలు, శాంతి కల్యాణం, మహా అన్నసంతర్పణ

### మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆధ్వర్యంలో విశేష హెూమాలు, పూజలు




చీమకుర్తి, మేజర్‌న్యూస్: నేటి నుంచి రెండు రోజుల పాటు శ్రీ హరిహర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆలయ ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీ హరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకొని 19వ వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఏప్రిల్ 11 సాయంత్రం 6 గంటల నుంచి 12 వరకు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆలయాల ఆస్థాన పండితులు, రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన వేదపండితులు పాల్గొంటారని తెలిపారు. శ్రీ హరిహర క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగే హెూమాలు, విశేష పూజా కార్యక్రమాలు, అయ్యప్పస్వామి మహాపడి భజన, మహా పూర్ణాహుతి, నగరోత్సవం, శాంతి కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని శిద్దా రాఘవరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## కేంద్ర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయండి

### జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని సూచనలు

### దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని లోక్‌సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుం డా పూర్తి చేయాలన్నారు. జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన






ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాలన్నిటిని ప్రజలకు చేరువ చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం 10 రకాల కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడానికి జీరో పావర్టీని తీసుకు రావడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్త తయారు చేయడానికి ముఖ్యమంత్రి చర్యలు

మిగతా 3లో

## కూటమి ప్రభుత్వ హామీలను నిలబెట్టుకోవాలి

### ఒంగోలులోని ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాల్సిందే

### అగ్రహారం భూములను కొల్లగొట్టాలని చూస్తే ఊరుకోం

### కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, డిఆర్వోకి వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ప్రతి పేదవాడికి ఇళ్ల స్థలం ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివేశిత స్థలాల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలులోని పేదలు కదం తొక్కారు. గత ప్రభుత్వం అగ్రహారం వద్ద ఇచ్చిన నివేక్షిత స్థలాలను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణతో పాటుగా సిపిఐ శ్రేణులు, లబ్ధిదారులు, పేదలు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని ప్రతి



పేదవాడికి నివేశిత స్థలాలు రెండు సెంట్లు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి 430 ఎకరాలను ప్రజాధనంతో పేదల కోసం కొనుగోలు చేశారన్నారు. అయితే పేదలకు స్థలాల పట్టాలు ఇవ్వకుండా,

మిగతా 3లో

## ఈదురు గాలుల భీభత్సం


### నేల కొరిగిన బొప్పాయి తోటలు

### ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

దర్శి, మేజర్‌న్యూస్: ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పంట చేతికి అందే తరుణంలో ఈదురు గాలులు భీభత్సంతో నేలకొరిగింది. రైతులు సాగు చేసిన బొప్పాయి, అరటి తోటలు గురువారం వీచిన ఈదురు గాలులతో నేల కొరిగాయి. చందలూరు, వెంకటచలం పల్లి, మారెడ్డి పల్లి, బసిరెడ్డి పాలెం అబ్బాయి పాలెం గ్రామాల్లో అకాల వర్షంతో బొప్పాయి, అరటి తోటలు నేల కొరిగాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. జముకులదిన్నెలో భారీ వృక్షం నేల కొరిగింది. దెబ్బతిన్న పంటలను జనసేన నాయకులు పరిశీలించారు. బొప్పాయి రైతులను దర్శి జనసేన పార్టీ నాయకులు పుప్పాల పాపారావు రైతులు గొడుగు వీర రాఘవులు, సవాలం ఏడుకొండలు, సుంకరి గురుస్వామి, పుప్పాల కొండయ్య, సుంకరి వెలుగొండ, గోపు వెంకటేశ్వర్లు, బొట్టుకు పెద్ద శేషయ్య, సేవలం నాగేశ్వరరావు, సవలం ప్రసన్న, శెట్టి లక్ష్మీనారాయణ, శెట్టి కోటయ్య, చింత వెంకటేశ్వర్లు, పుప్పాల రుద్రయ్య, అడ్డగిరి చవలం, గురునాథం, కోటయ్య, గోపు చంద్రశేఖర్, పుప్పాల వీర




రాఘవులు, అడ్డగిరి శ్రీ వెంకట స్వామి, వడ్ల మూడి వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకట స్వామి, అడ్డగిరి వెంకట స్వామి పలువురు పరామర్శించారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా పేదరికంలో కొట్టుమిట్టాడుతూ అనారోగ్య కారణంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న పేదలకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అండగా నిలిచి సీఎం సహాయ నిధి నుండి అర్హులైన పేదలకు ఆర్థిక సాయం అందించారు. బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే నివాసంలో బాపట్ల మండలంలో అర్హులైన 8 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు గురువారం అందజేశారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. బాపట్ల మండలి పరిధిలో సహాయనిధి అందుకున్న వారు వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల మండలం కొండబొట్లవారి పాలెం గ్రామానికి చెందిన తోటకూర నాగమణి, చెరువు జమ్ములపాలెం మెట్ల శివనాగేశ్వరమ్మ, కొండుబొట్లవారిపాలెం పల్లా సామ్రాజ్యం, పిన్నిబోయినవారి పాలెం మద్దిబోయిన పెద్ద వెంకటేశ్వర్లు, పిన్నిబోయినవారి పాలెం నక్కల వెంకట్రావు, కొండుబొట్లవారిపాలెం నూతక్కి వీరయ్య, పిన్ని బోయిన వారి పాలెం ఇందేటి గోపి కుమార్ యాదవ్, పిన్నిబోయిన వారి పాలెం దబ్బకోటి సామ్రాజ్యం.

## హెచ్‌ఎంఐఎస్ ఆర్సిహెచ్ పోర్టల్‌పై శిక్షణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఏరియా ఆసుపత్రి సమావేశ మందిరంలో హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం (హెచ్ఎంఐఎస్), పునరుత్పత్తి, శిశు ఆరోగ్యం (ఆర్ సి హెచ్) పోర్టల్ పై డిస్ట్రిక్ట్ టి వో టి సి కి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ మాట్లాడుతూ అందరికీ పూర్తిస్థాయిలో అర్థం అయ్యేవిధంగా శిక్షణ ఇవ్వాలని అన్ని గోల్స్ సాధించే విధముగా ఉండాలని, తిరిగి శిక్షణ తీసుకున్న టి.ఓ.టీస్ పీహెచ్సీ లెవల్లో పీహెచ్సీ స్టాఫ్ కు శిక్షణ ఇవ్వాలని, ప్రతి ఒక్కరు ఎవరికీ నిర్ణయించిన బాధ్యతలు వారు పూర్తిచేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో స్టేట్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక డిపి ఎం ఓ డాక్టర్ భూషణం, డి ఐ ఓ డాక్టర్ మనోజ్, ఎన్ సి డి పి ఓ డాక్టర్ లలిత రాజేశ్వరి,ఎస్ ఓ వేణు, డిపిఓ ప్రేమ పావని, సి హెచ్ ఓ మల్లికార్జునరావు, పీహెచ్సీ వైద్యాధికారులు, సూపర్వైజర్స్ పాల్గొన్నారు .

## చేనేత పట్ల వివక్షను విడనాడాలి: బాలాజీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 89వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని భట్టిప్రోలులోని చేనేత కార్మిక సంఘం కార్యాలయం వద్ద గురువారం చేనేత కార్మిక సంఘం జెండాను సీనియర్ చేనేత కార్మికులు కౌతరపు పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం వర్ధిల్లాలి,కార్మికుల సమస్యలను పరిష్కరించాలి,చేనేత వస్త్రాలపై జీఎస్టీని రద్దు చేయాలి,చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలంటూ పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. అనంతరం బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావులు మాట్లాడుతూ పాలకులు మారుతున్నా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కె.వీరమోహనరావు,కౌతరపు పార్థసారథి, వి.శ్రీనివాసరావు,ఎం. శ్రీనివాసచక్రవర్తి,సిపిఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ.25 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం
- కేసును ఛేదించిన సిబ్బందిని అభినందించిన డిఎస్పీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గత కొంతకాలంగా బాపట్ల గుంటూరు ప్రకాశం నెల్లూరు జిల్లాలలో పలు ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నేరస్తులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పెట్టనున్నట్లు రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. గురువారం భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.తెనాలి పట్టణ నివాసి అయిన పుట్టా శివ శంకర్,బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం కనగాల గ్రామస్తుడైన పీటా నాగబాబు,ఐలవరం కు చెందిన దీపాల తేజ వెంకట నాగసాయి విజయకుమార్ లతో కలసి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు వెల్లడించారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు భట్టిప్రోలు,చెరుకుపల్లి ఎస్ఐ లు ఎం.శివయ్య, అనిల్ లు తమ సిబ్బందితో చాక చక్యంగా వ్యవహరించి వారిని అదుపులోని కి తీసుకోవడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి రూ.25 లక్షల విలువగల 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ వాహనాలకు సంబంధించి గుంటూరు,ప్రకాశం, బాపట్ల,నెల్లూరు జిల్లాలలో పలుచోట్ల వాహన దొంగతనం కేసు నమోదు చేసి ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆయా వాహనాలను త్వరలోనే బాధితులకు అందజేసే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిందితులను రేపల్లె న్యాయస్థానం నందు హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించి కీలకపాత్ర వహించిన భట్టిప్రోలు,చెరుకుపల్లి, వేమూరు పోలీస్ సిబ్బందిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

## మాజీ సైనికుల ఆత్మీయ సమావేశంలో తాండ్ర



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మదనపల్లి అసోసి యేషన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో మదనపల్లి అసోసియేషన్ మాజీ సైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు అందరూ వాల్మీకిపురంలో ఆత్మహత్య చేసుకున్న మాజీ సైనికుని కుమారుడు వెంకటాద్రి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సమావేశంలో తాండ్ర మాట్లాడుతూ మదనపల్లి లో మాజీ సైనికుల ఐక్యత చూస్తుంటే ముచ్చటగా ఉంది అని కొనియాడారు. మదనపల్లి డివిజన్ పరిధిలో ఉన్న మాజీ సైనికులు అందరిని ఐక్యంగా ఉంచుతూ వారి సంక్షేమం కోసం అనునిత్యం పోరాడుతూ ఏకతాటిపై నడిపిస్తున్న సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు నాయుడుకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విశ్వేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్‌లు పలు విషయాలపై మాజీ సైనికులతో ముచ్చటించి , మాజీ సైనికుల ఐక్యతను ఇదేవిధంగా కాపాడుకోవాలి అని పిలుపునిచ్చారు. అంతిమంగా, భవిష్యత్తులో మాజీ సైనికుల సంక్షేమం కోసం, మాజీ సైనికుల భద్రత కోసం కలిసి నడవాలి అని ముక్తకంఠంతో మాజీ సైనికులు అందరూ తీర్మానించి భారతమాతకు జేజేలు పలికారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి 8వ వార్షికోత్సవం



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కొత్తపేట లో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి 8వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజలకు భక్తులకు ప్రసాద వితరణ చేశారు పిట్టలవానిపాలెం వైయస్ఆర్సీపీ గాదె యువసేన సభ్యుడు దేగల రవి రెడ్డి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు భరించలేక మహిళ ఆత్మహత్య



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఫైనాన్స్ కంపెనీల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. వాయి దాలు కట్టలేదన్న కారణంతో చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. భట్టిప్రోలు మండలం, వెల్లటూ రు గ్రామంలో ఇటువంటి ఫైనాన్స్ కంపెనీల ఆగడాలకు ఒక మహిళ ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. మండలంలోని వెల్లటూరు గ్రామంలోని చెన్నకేశవనగర్ కాలనీ లో నివాసం ఉంటున్న బాణావత్ పార్వతి(45) గోవిందు దంపతులు రెండేళ్ల క్రితం ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీ వద్ద తమ ఇంటిని తనఖా పెట్టి మూడు లక్షల రుణం తీసుకున్నారు. కొంత కాలం పాటు వాయిదాలను సకాలంలో చెల్లించారు. ఇటీవల ఆర్థిక ఇబ్బందుల కారణంగా వాయిదాలు సక్రమంగా చెల్లించలేదు. ఈ నేపథ్యంలో కంపెనీ ఏజెంట్లు గ్రామానికి వచ్చి పార్వతి ఇంటిలోని సామాన్లు బయటకు విసిరి వేయడం వంటి కార్యకలాపాలకు పాల్ప డ్డారు. ఈ క్రమంలో మరో మారు బకాయిల వసూలుకు పార్వతి ఇంటి కి వచ్చిన ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపె నీ సిబ్బంది ఆమె ఇం టికి తాళం వేశారు. స్థానికులు, బంధువులు ఏజెంట్లకు నచ్చజెప్పడంతో వెంటనే వాయిదాలు కట్టాలని, లేకుంటే ఈసారి తాళం తీయడం కుదరదని చెప్పి తాళం ఇచ్చి వెళ్లారు. ఈ ఘటనతో తీవ్ర మనస్థాపానికి గురైన పార్వతి మంగళవారం సాయంత్రం ఇంట్లోనే ఉరేసుకుంది. ఇది గమనించిన ఆమె కుమారుడు శివశంకర్ ఉరికి వేలాడుతున్న ఆమెను కిందకి దించాడు. కొనఊపిరితో ఉన్న ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలి వైద్య శాలకు, అక్కడ నుండి గుంటూరు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో పార్వతి మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడు శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీపై కేసు నమోదు చేసినట్లు భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య తెలిపారు.

## కార్పొరేట్ల కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం: యార్లగడ్డ గోపి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల కొమ్ముకాస్తూ పేదవాడిని దగా చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు యార్లగడ్డ గోపి విమర్శించారు. గురువారం వేమూరులో విలేకరులతో మాట్లాడుతూ గ్యాస్,డీజిల్ పెట్రోల్ ధరలు ఇష్టానుసారంగా పెంచుతూ పేదవాని పై పెనుబారం మోపుతూ కార్పొరేట్లకు అండగా నిలుస్తుందన్నారు.దేశానికి డీజిల్ పెట్రోల్ సప్లైచేస్తున్న అంబానీ ఆదానీలకు మేలు చేసేందుకు రేట్లు పెంచి పేదవాడు పై భారం మోపటం ఎంతవరకు సమంజసం అన్నారు.ఎన్నికల ముందు గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గిస్తామని ఎన్డీఏ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి ఆయన గుర్తు చేశారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ పెద్దలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పెంచిన గ్యాస్,డిజిల్,పెట్రోలు ధరల గురించి మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు.పేద ప్రజలపై పెనుబారాన్ని మోపే గ్యాస్,డీజిల్,పెట్రోల్ ధరలు తగ్గించకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని యార్లగడ్డ గోపి హెచ్చరించారు.

## మినీ లారీ, పొట్టు ట్రాక్టర్ ఢీ

### - డ్రైవర్‌కు గాయాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: పొట్టు తరలిస్తున్న ట్రాక్టర్ ను ఎదురుగా వస్తున్న మినీ లారీ ఢీకొట్టింది. ఈ సంఘటన గురువారం ఉదయం 5 గంటల సమయంలో తిమ్మాయపాలెం వద్ద చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు మార్టూరు మండలం కోలలపూడికి చెందిన ట్రాక్టర్ ట్రాలీలో పొట్టు నింపుకుని ప్రకాశం జిల్లా ముండ్లమూరుకు వెళుతోంది. అదే సమయంలో దర్శి నుంచి ఇంకొల్లుకు వస్తున్న మిని లారీ పొట్టు ట్రాక్టర్ ను ఢీ కొట్టింది. దీంతో రెండు వాహనాలు రోడ్డుకు అడ్డుగా పడిపోయాయి. దీంతో కొంతసేపు రవాణా నిలిచింది. పొట్టు ట్రాక్టర్ డ్రైవర్ కె.రవి గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడ్ని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న రెండు వాహనాలను తొలగించి రవాణాను పునరుద్ధరించారు.

# బాండెడ్ లేబర్ వ్యవస్థను నిర్మూలించాలి

## విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లాస్థాయి వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా అన్నీ శాఖల అధికారులు దృష్టి సారించడంతో పాటు బాండెడ్ లేబర్ వ్యవస్థ నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషిచేయాల్సిన భాద్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో బాండెడ్ లేబర్ సిస్టం రద్దు యాక్ట్ 1976పై అవగాహన కల్పించేందుకు అన్నీ శాఖల జిల్లా అధికారులకు, తహసిల్దార్లకు జిల్లా స్థాయి వర్క్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వర్క్ షాప్‌లో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో పాటు బాండెడ్ లేబర్ వ్యవస్థ నుండి విముక్తి కాబడిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కృషిచేయాల్సిన భాద్యత అందరిపై వుందన్నారు. ఇటీవల రెస్క్యూ చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బాండెడ్ లేబర్ వ్యవస్థలో పనిచేస్తున్న వారిని గుర్తించి ఆ వ్యవస్థ నుండి బయటకు తీసుకురావడం జరిగిందన్నారు. వీరిని వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడంలో కృషి చేసిన ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్నను, కొత్తపట్నం తహసిల్దార్‌ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. తొలుత ఐజెఎం ప్రతినిధి ప్రియాంక బాండెడ్ లేబర్ సిస్టం రద్దు యాక్ట్ 1976పై సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అన్ని శాఖల అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా ఈ – శ్రమ్ పోర్టల్‌లో ప్లాట్ ఫాం కార్మికులను గిగ్ కార్మికుల్ని సమీకరణ, పేర్లు నమోదు అవగాహన కొరకు కార్మిక శాఖ రూపొందించిన వాల్ స్టిక్కర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అన్నీ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కొండమంజులూరు హైస్కూల్లో సింహపురి హైవే ఆధ్వర్యంలో భోజనశాల



పంగులూరు, మేజర్‌న్యూస్: పీఎం శ్రీఎస్ఆర్‌జేఆర్‌వై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండమంజులూరులో 'సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే అండ్ ఇంటరైజ్' సంయుక్తంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకంలో భాగంగా 15 లక్షల విరాళంతో విద్యార్థులకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన భోజనశాల, భోజనం చేసేందుకు స్టీల్ బెంచీలను ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవాన్ని సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే, ప్రాజెక్ట్ హెడ్ శివకుమార్, ఆపరేషన్స్ మేనేజర్ ఆనంద్ సింగ్ రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి వెంకటేష్, ప్రధానోపాధ్యాయుని ఇమ్మడిశెట్టి అనిత, గ్రామ పెద్దలు చింతల సహదేవుడు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ గోలి సంధ్యారాణి, సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే సీనియర్ మేనేజర్ కోటేశ్వరరావు, స్థానిక బొల్లాపల్లి టోల్ గేట్ ప్రతినిధులు నరసింహారావు, గ్రామ సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకట్రావులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**మొదటి పేజీ తరువాయి** తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడిన మండలాలను గుర్తించి ఆ మండలాలలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకో బోతున్నట్లు చెప్పారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మండల కేంద్రాల్లో లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో హౌస్ హోల్డ్ సర్వే చేపట్టి శిక్షణ ఇవ్వడానికి గుర్తించాలని చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో నెలవారీగా లక్ష్యాలను పెట్టుకొని కూలీలకు పని దినాలు కల్పించాలని చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువలు, బీ.టీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, గోకులాలు పాఠశాల ప్రహరీ గోడలు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో రహదారుల మరమ్మతులను ఈనెల 15లోగా పూర్తి చేయాలని అధికారులు చెప్పారు. కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో తాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు, సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని చెప్పారు. బాపట్ల జిల్లాలో జరిగిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 1.48 కోట్లతో మూడంతస్తుల పాఠశాల భవనం మంజూ రు చేశారని చెప్పారు. జిల్లాలో తాగునీటి పథకాల మరమ్మతుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు 149 కోట్ల రూపాయలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, జెసి ప్రఖర్ జైన్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి, జడ్పీ సీఇఓ బోసు, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, ఎస్సీ అనంతరాజు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ హామీలను నిలబెట్టుకోవాలి



**మొదటి పేజీ తరువాయి** పొజిషన్ చూపకుండా, భరోసా పత్రాలు ఇవ్వటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీగా ప్రకటనలు చేశారే తప్ప ఒక్క మౌలిక సదుపాయం కూడా కల్పించడం లేదని అన్నారు. పార్టీలకతీతంగా గత ప్రభుత్వం స్థలాలు కేటాయించి ఉంటే నేడు ఒంగోలులో ఇళ్ల స్థలాల సమస్య ఉండేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీ మేరకు ఒంగోలు నగరంలో పేదలకు రెండు సెంట్లు చొప్పున నివేశిత స్థలాలు ఇవ్వాలన్నారు. ఒంగోలులో పేదలకు 20 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు పంచారన్నారు. ఒంగోలులో పేదలు ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కలిసి జీవిస్తున్నాయన్నారు. అద్దెలు కట్టలేక పేదలు అల్లాడుతున్నారన్నారు. అనంతరం డిఆర్వోకి వినతి పత్రాన్ని ఇచ్చారు. ఇచ్చిన అన్ని అర్జీలను పరిశీలించి అర్హులందరికీ ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వడ్డే హనుమారెడ్డి, కే. వీరారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం. విజయ, ఎన్. మురళి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ నాయకులు ఆర్. లక్ష్మి, ముత్తని అంజయ్య, గద్దల రవి, గద్దల బాలకోటయ్య, ప్రభాకర్, వందలాది మంది పేదలు మహిళలు పాల్గొన్నారు.




# గర్భిణీలకు పౌష్టికాహారంతో ఆరోగ్యం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గర్భిణీలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేంత వరకు ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరి అని ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కే.మల్లేశ్వరి జరుగుమల్లి ప్రాథమిక వైద్యాధికారిణి కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి కే.మల్లేశ్వరి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు పోషణ పక్వాడ అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు ఎల్.విజయ, పి.భారతి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# కిరణ్ చేబ్రోలును అరెస్ట్ చేయాలి: ఎంపిపి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కోడలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి మీద సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కిరణ్ చేబ్రోలు మీద ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో వైఎస్ఆర్‌సీపీ లీగల్ టీం ఆధ్వర్యంలో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి, వైసీపీ మహిళ నాయకులు పాల్గొన్నారు.




# రిమ్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి: డివైఎఫ్ఐ

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక ఎల్‌బిజి భవనం డివైఎఫ్ఐ ఆఫీస్‌లో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించటం జరిగింది. జిల్లా కేంద్రంలో ఉన్న రిమ్స్ హాస్పిటల్‌కి వచ్చే పేషెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా సుదూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం జిల్లా కేంద్రమైన ఒంగోలు రిమ్స్‌కు పేషెంట్లు రావడం జరుగుతుందన్నారు. రిమ్స్ హాస్పిటల్‌కు వందల మంది వస్తూ ఉంటే అక్కడ మాత్రం కనీస సౌకర్యాలు అంటే ఓపి దగ్గర పేషెంట్లు కూర్చోటానికి బల్లలు లేవు, లైన్‌లో నిలబడలేక పోతున్నారన్నారు. ఓపి రాసే కౌంటర్లు సంఖ్య కూడా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.కిరణ్, వై.దానియేలు, తదితరులు పాల్గొన్నారు.

**ONGOLE MUNICIPAL CORPORATION**

**'E' Procurement Tender Notice No.22 to 32/2025-26, Dt.10.04.025**

| | | | 22 to 23/2025-26 | 24 to 32/2025-26 |
|---|---|---|---|---|
| 1. | Number of Works | : | 2 | 9 |
| 2. | Total value of works | : | Rs.6.10 Lakhs | Rs. 198.70 Lakhs |
| 3. | Download Start Time | : | 11.04.2025 @ 4.00 PM | 11.04.2025 @ 4.00 PM |
| 4. | Download End Time | : | 15.04.2025 @ 4.00 PM | 18.04.2025 @ 4.00 PM |

**For Details - www.apeprocurement.gov.in, Ph: 98499 06599**

**Executive Engineer,**
**Ongole Municipal Corporation.**

సూర్య
www.suryaa.com





## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తిరువీధుల జన్మదిన వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఇంటి వద్ద ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు, రాష్ట్ర టీడీపీ నాయకుడు తిరువీధుల శంకర ప్రసాద్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కేక్ కటింగ్ చేపించి నోరు తీపి చేసి తిరువీధుల శంకర్ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందపాటి అంద్రియా, సురేష్, సరోజినీ, మాడా శ్రీనివాసరావు, శామ్యూల్ జాన్సన్, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి తిరునాళ్ల



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని పాపులమ్మ పూర్వ ఆశ్రమ ఆవరణలో వేంచేసియున్న శ్రీ విజయఆంజనేయ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల 18వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవములు గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. పూజారి రెంటచింతల హరికృష్ణ శర్మ స్వామి వారిని పూలతో అందంగా అలంకరించారు. స్వామివారికి ఉదయం నుంచే గణపతి పూజ అఖండ జ్యోతి పంచామృత అభిషేకములు మండపారాధన సహస్ర నామ తమలార్చన మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పొంగలువండి నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై త్యాగరాజు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అంకాలమ్మ, పోలేరమ్మ దేవతల పూజల్లో ప్రముఖులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో అంకాలమ్మ పోలేరమ్మ గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా జరిగిన పొంగళ్ళు మొక్కుబడులు సమర్పణ పూజల సందర్భంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరిబాబురావు కుటుంబసభ్యులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కదిరిబాబురావు కుటుంబ సభ్యులను దేవస్థానం అర్చకులు దుగ్గనిరోశయ్య ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తజన సందడి దేవస్థానం పరిసరాల్లో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేసిన వారిలో కదిరిబాబురావు, కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, సుంకరి వెంకటాద్రి మరియు కుటుంబ సభ్యులు, ఇరగని చలపతిరావు, వాకా ఆదినారాయణ, యం.కాశిరెడ్డి, మునగల సుధాకరరెడ్డి, శీలం మాధవరెడ్డి, గ్రామపెద్దలు, దేవస్థానం కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు, పలువురు భక్తులు ఉన్నారు.

# కుటుంబ సాధికార సారధుల నియామకం పూర్తి చేయాలి





భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలంలో కుటుంబ సాధికార సారధుల నియామకం ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలని,తద్వారా పార్టీ నామినేటెడ్ పదవులకు వారిని సిఫారసు చేయడం జరుగుతుందని వేమూరు శాసనసభ్యులు,మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు.గురువారం భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు వాకా శేషుబాబు అధ్యక్షత వహించ గా అతిథులుగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,నియోజకవర్గ పార్టీ పరిశీలకులు వంగా సాంబిరెడ్డి హాజరయ్యారు. భట్టిప్రోలు మార్కెట్ రోడ్డు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు నిర్వహించిన ఈ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆనంద బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు అత్యధికంగా చేసేందుకు కార్యకర్తలు చేసిన కృషిని అభినందించారు. జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికార సారధులను సత్వరమే నియమించుకోవాలని సూచించారు.రాబోయే రోజుల్లో గ్రామ, మండల,జిల్లా, రాష్ట్రస్థాయి అన్ని కమిటీలను నియమించుకోవలసిన అవసరం ఉందన్నారు.ఈ కమిటీలలో స్థానం కోరుకునేవారు తప్పనిసరిగా కుటుంబ సాధికార సారధిగా ఉండాలన్నారు.అలా ఉన్నవారికి మండల, జిల్లాస్థాయి పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు.నాయకులు ప్రతి ఒక్కరూ ఇది గమనించుకుని కుటుంబ సాధికార సారథుల నియామక ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేసి,నివేదికను పార్టీ కార్యాలయాలకు పంపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీధుల ఉదయభాస్కరి,వెల్లటూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి కర్ణ శ్రీనివాసరావు,మాజీ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరరావు,పట్టణ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వర రావు,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు,వేములపల్లి జగన్నాథం,మోటూరు పుణ్య శ్రీనివాసరావు,మాచర్ల నాగరాజు,డొక్కు శ్రీనివాసరావులు, వంగర వీరయ్య తో పాటు పలువురు మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు బూత్,యూనిట్,క్లస్టర్ ఇంచార్జిలు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలు పేదలకు చేరువ కావాలి: ఎంపి కృష్ణప్రసాద్





బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్రం నిధులతో అమలయ్యే సంక్షేమ ఫలాలు పేదలకు చేరువయ్యేలా అధికారులు పని చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ సూచించారు. దిశ కమిటీ సమావేశం గురువారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు 15 శాఖలపై ఆయన సమీక్షించారు. పేదరికం నిర్మూలించాలని, దారిద్ర్యరేఖ దిగువన ఉన్న కుటుంబాలు ఆర్థికంగా బయటకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. కేంద్రం నుంచి వస్తున్న నిధులను ఖర్చుపెట్టి పేదలకు మేలు చేయాలన్నారు. మీకిచ్చే నిధులు సకాలంలో ఖర్చు పెడితే మరింతగా జిల్లాకు నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. పి ఎం జి ఎస్ వై పథకం కింద 15 పనులకు 87.31 కోట్ల నిధులు మంజూరు కాగా నాలుగేళ్లలో కేవలం రూ.17 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం ఏమిటి అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. నిధులు ఇచ్చినప్పటికీ సకాల ంలో పనిచేయకపోవడంతో కొంత నిధులు మురి గాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలి, పురోగతి సాధించాలని వివిధ శాఖల అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పేస్‌లో 'విద్యుత్ ఉత్పత్తి, ఆర్థిక అంశాలపై సెమినార్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజినీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బిటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ ఉత్పత్తి, సుంకం ఆర్థిక అంశాలు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిపుల్ ఐటి ఒంగోలు ట్రిపుల్-ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్.జీ.జయరాజు హాజరయ్యారు. ఆయన విద్యుత్ ఉత్పత్తి, సుంకం ఆర్థిక అంశాలు మీద విద్యార్థులకు అవగాహన కల్పించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కోర్ రంగం అవగాహన పొందాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె మూర్తి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రతీ సెమినార్‌కు విద్యార్థులు హాజరవ్వడం వలన కొత్త అంశాలు గురించి అవగాహన పొందుకుంటారని, ఎంతో ఉపయోగదాయకమని పేర్కొన్నారు. డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ డి.వి.సుబ్బారావు, కాలేజీ మేనేజ్‌మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్-ఈ విభాగాధిపతి బి.నాగరాజు, కన్వెనర్ జగదీశ్వర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ డీ.ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరునాళ్లకు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయతీలోని మంగమ్మ పల్లి గ్రామంలో వెలసిన శ్రీ మంగమ్మ గరాటయ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవం ఏర్పాట్లను కనిగిరి సీఐ సాయి ఈశ్వర్ యశ్వంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులతో మాట్లాడుతూ తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని గతంలో తిరునాళ్లలో గొడవలు జరిగి బైండవర్ కేసులు ఉన్నాయని నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవరావు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ క్రికెట్ టీంకు దర్శి యువకుడు



దర్శి, మేజర్‌న్యూస్: ఇంటర్నేషనల్ ఇండో నేపాల్ కప్ 2025ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఇండియా తరపున ఆడేందుకు దర్శికి చెందిన షేక్ కాలేషా ఎంపికయ్యారు. నైన్ ఎ సైడ్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్‌లో కాలేషాను నేషనల్ టీంకు ఎంపిక చేశారు. ఆ సంస్థ నుండి ఉత్తర్వులు అందాయని కాలేషా తెలిపారు. మే 26 నుండి 31 వరకు నేపాల్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. నేషనల్ టీంకు ఎంపికైన కాలేషాకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## కాలాన్ని సద్వినియోగం చేసుకోవడమే విద్యార్థుల ధ్యేయం



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ ఉదయశ్రీ కోరారు. పాఠశాలలో గ్రాడ్యాషన్ వేడుకలును నిర్వహించారు. విద్యార్థులు ప్రద ర్శించిన సంస్కృతి క కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉదయ శ్రీ, ఎ.జి.యం అంజ య్య, ఆర్ఐ అనిల్, ప్రైమరీ కో ఆర్డినేటర్ షహనాజ్, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ ఉమ, ఇంచార్జ్‌లు ప్రభావతి, దేవి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలులోని ప్రధాన రహదారి వెంట స్థానిక ఎస్సై జె.నాగరాజు ఈ-చలాన్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేదానికి కొత్తగా నిబంధనలను తీసుకొని వచ్చింద నివిధించిన అపరాధ రుసుమును వెంటనే చెల్లించాలని తెలియజేశారు.








# 'పల్లెకు పోదాం'లో కల్యాణ్‌చక్రవర్తి

**సర్వేరెడ్డిపాలెంలో బిజెపి శ్రేణులతో ఇంటింటి పర్యటన**

**గ్రామంలో చీపుర్లు పట్టి రోడ్లు శుభ్రం, అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఏపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి 'పల్లెకు పోదాం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డి పాలెంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులతో కలిసి గురువారం పర్యటించారు. బీజేపీ కార్యకర్తలతో కలిసి సర్వే రెడ్డి పాలెంలోని ఆలయాలను, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు కల్యాణ్ చక్రవర్తి అక్కడి వారితో మాట్లాడారు. అనంతరం స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఆలయ ప్రాంగణం, రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం చెరువును సందర్శించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ ప్రజలతో ముచ్చటించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. గురువారం సాయంత్రం రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కారాలు చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్‌చక్రవర్తితో పాటు గ్రామ నాయకులు పుచ్చకాయల సుబ్బారావు, మక్కెన శ్రీనివాసులు, మక్కెన వెంకట్రావు, పుచ్చకాయల శ్రీనివాసులు, ముప్పా సుధాకర్ రావు, మందపల్లి వెంకటేశ్వర్లు, అప్పనబోయిన విష్ణుమూర్తి, దాదాపు 350 మంది కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట శ్రీరామనవమి పూజల్లో ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీ గోపాల్ నగర్ వద్ద శ్రీ సీతారామ మందిరం వద్ద శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే మాలకొండయ్య పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, నిర్వహణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రుతిమించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు : డిఎస్పీ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ మొహమ్మద్ మొయిన్ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థ మైక్రో ఫైనాన్స్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కంపెనీ సిబ్బందికి డి.ఎస్.పి పలు సూచనలు చేశారు. మైక్రో ఫైనాన్స్ నుండి డబ్బులు తీసుకొని నగదు చెల్లింపులో కొంతమేర ఆలస్యం అయిన ఖాతాదారుల ఇళ్లకు వెళ్లి ఫైనాన్స్ తీసుకున్న ఖాతాదారులను బెదిరిస్తూ ఒత్తిడికి గురి చేస్తే ఫైనాన్స్ సిబ్బంది సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చట్ట పరిధిలోనే ఫైనాన్స్ డబ్బులు వసూలు చేసుకోవాలని నిబంధనలు తప్పితే పోలీస్ చర్యలకు బాధ్యులు అవుతారని డి.ఎస్.పి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ రూరల్ సిఐలు సుబ్బారావు, శేషగిరిరావు ఎస్సై రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

# పొదిలిలో ఈదురుగాలుల వాన బీభత్సం





**ఎగిరిపోయిన రేకులు**

**కూలిన విద్యుత్ స్తంభాలు**

**నేల కొరిగిన బొప్పాయి తోటలు**

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలిలో ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. పలు ప్రాంతాల్లో చెట్లు కులీపోయాయి. కరెంటు స్తంభాలు నెలకొరిగాయి. దుకాణాల రేకులు లేచి పోయాయి. -రథంరొడ్ వాసవి కాంప్లెక్స్ వద్ద చెట్లు విరిగిపోయాయి. విద్యుత్ తీగలు తెగిపోయాయి. బిబిఎన్.ఎ.పి పంప్ హౌస్, తహాశీల్దారు కార్యాలయంలో వేపచెట్లు విరిగి పడిపోయాయి. పెను ప్రమాదం తప్పింది. దర్శి రొడ్డు, ఆర్టిసి బస్టాండ్ వద్ద చిరువ్యాపారుల రేకులు ఎగిరిపోయాయి. దీంతో నష్టం వాటిల్లిందని చిరువ్యాపారులు ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రదాన రహదారులలో చెట్లు విరిగిపడటంతో రాకపొకలకు అంతరాయం ఏర్పడింది. గాలివానతో అధికారులు విద్యుత్ ను నిలుపుదల చేశారు. కొన్ని గంటలపాటు పొదిలిలో అంధకారం నెలకొంది. బొప్పాయి తోటలకు తీవ్ర నష్టం పొదిలి మండలంలోని కుంచేపల్లి చిదంబరం పల్లి, తదితర గ్రామాలలో ఈదురు గాలుల వర్షానికి బొప్పాయి పంట నేలకొరిగింది. 50 ఎకరాల పంట దెబ్బతింది. కాపు వచ్చిన బొప్పాయి పంట నేలకొరగటంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోయారు.

# ఒంగోలు నగరం, మున్సిపాలిటీల్లో డోర్ నంబర్లు వేయిస్తాం

**జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరం, మున్సిపాలిటీల్లో డోర్ నంబర్లు వేయిస్తాం అని జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో నెల వారి పొలిటికల్ పార్టీతో జరిగే మీటింగ్ డిఆర్వో చిన్న ఓబులేసు ఆధ్వర్యంలో జరిగింది. డిఆర్వో ఓబులేసు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా స్థాయిలో



గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటుకు ఆధార్ అనుసంధానం చెయ్యటం జరుగుతుందని తెలిపారు. జిల్లా లోని పోలింగ్ స్టేషన్లు సరిగ్గా ఉన్నది లేనిది గుర్తించటం జరుగుతుందని తెలిపారు. పొలిటికల్ పార్టీల సభ్యులు పోయిన సమావేశం అడిగిన ప్రశ్నలకు ఈ రోజు సమాధానం చెప్పడం జరిగింది. చనిపోయిన వారి ఓట్లు తెలపాలని, వారి ఓట్లు తొలిగించటానికి ప్రజల సహకరి ంచాలని కోరారు. వైసీపీ దామరాజు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని మున్సిపాలిటీలలో, నగర పంచాయతీలలో డోర్ నెంబర్ లేక పోవడం వలన కొత్తగా ఓట్లు చేర్చుకోవడానికి ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని వెంటనే డోర్ నంబర్లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, మార్కాపురం సబ్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట్ త్రివి నాగ్, ఆర్డీవో కనిగిరి ఎం. కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎం. వెంకట శివ రామిరెడ్డి, ఎస్.జాన్సన్, ఏ. కుమార్, ఎస్.వరకుమార్, ఎం.వి సత్యనారాయణ, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ రాజ్యలక్ష్మి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ దామరాజు క్రాంతికుమార్, జిల్లా ఎలక్షన్ సెల్ రీప్రజెటీటివ్ కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, టీడీపీ వెంకటరావు, బీజేపీ సత్యం ఆమ్ ఆద్మీ వేష పోగు సుదర్శన్, జనసేన రమేష్,తాసిల్దార్లు, ఎన్నికల అధికార్లు రాజశేఖర్ రెడ్డి, ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఒంగోలులో ఒక సెంటు స్థానంలో
- రెండు సెంట్లు స్థలం పట్టాలు ఇవ్వాలి
- ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలి
- లబ్ధిదారులతో కలిసి అగ్రహారం భూములను పరిశీలించిన సిపిఐ బృందం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి నివేశిత స్థలం దేక్కేవరకు పోరాటం ఆగదని ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని అగ్రహారం వద్ద గత వైసిపి ప్రభుత్వం 22 వేల మందికి పంపిణీ చేసిన భూములను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ ప్రకాశం జిల్లా సమితి నాయకులు, ఇళ్ల స్థలాల లబ్ధిదారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేదలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు వంతున నివేశిత స్థలం కోసం వేచి చూస్తున్నారన్నారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం అనర్హుల పేరుతో ఎవరికి పొజిషన్ చూపలేదు అన్నారు. దీంతో ఒంగోలు నగరంలోని పేదలు అద్దె ఇళ్లల్లో మగ్గుతున్నారన్నారు. అంతకుముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఈ పాటికే సరళా దేవి నగర్‌లో 2 కుటుంబాలు, దత్తాత్రేయ కాలనీలో 150 ఎస్టి కుటుంబాలు, కార్మిక నగర్‌లో 150 కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. వారందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయటంతో పాటుగా, ఆయా కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా ఒంగోలు మల్లయ్య లింగం భవన్ నుండి సిపిఐ శ్రేణులు, వందలాదిమంది లబ్ధిదారులు, పేదలు భారీగా ఎర్రజెండా చేతబట్టి అగ్రహారం భూముల వద్దకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వడ్డే హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం. విజయ, ఎన్ మురళి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ జిల్లా నాయకులు ఆర్. లక్ష్మి, ముత్తని అంజయ్య, గద్దల రవి, గద్దల బాలకోటయ్య, ప్రభాకర్ వందలాది మంది పేదలు, మహిళలు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com



## మధుసూదన్ యాదవ్‌కు మిరియం వినతి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామానికి కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఓ ప్రైవేటు కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు గురువారం కలసి వినతి పత్రం అందజేశారు. కరేడు గ్రామానికి సంబంధించిన భూములను సోలార్ కంపెనీ, భారత్ పెట్రోలియం పరిశ్రమల వారికి కట్టబెట్టేందుకు గతంలో జీవో జారీ చేశారని, 11,500 ఓట్లు కలిగిన మేజర్ పంచాయతీ కరేడు గ్రామం చిన్నభిన్నమై ప్రజలు భూములు కోల్పోవడం,పరిశ్రమల వల్ల కాలుష్యం ఏర్పడి రోగాల పాలవుతారని ప్రజలు భయాందోళన చెందుతున్నరని, ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీగా తమరు ప్రజా ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని వినతిపత్రం సమర్పించారు. మధుసూదన్ యాదవ్ ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరిస్తానని ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నానని మధుసూదన్ యాదవ్ తెలిపారని శ్రీనివాసులు తెలిపారు.

## గొల్లపల్లిలో పోషణ్ పక్వాడ్



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఐసీడిఎస్ సూపర్ వైజర్ కృష్ణవేణి పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సూపర్ వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ్ పఖ్వాడా 2025 అనేది మహిళలు, పిల్లలపై ప్రధానంగా దృష్టి సారించి పోషకాహార భారత్‌ను నిర్మించే దిశగా ఒక అడుగు అని భారత ప్రభుత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు దేశవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి వివిధ కార్యకలాపాలను నిర్వహి స్తున్నారని అన్నారు. ప్రసూతి పూర్వ సంరక్షణ, సరైన పోషకాహారం, క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలకు ప్రాధాన్యత ఇవ్వంటం ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్వేత, మహిళ పోలీస్ సత్తిబాయి, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ ఉద్యోగ బదిలీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు కేకే ఎండి అల్తాఫ్ హుస్సేన్ ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ గుంతకల్ డివిజన్‌కు బదిలీపై వెళ్తున్న శుభ సందర్భంగా స్టేషన్ సూపరిండెంట్లు, రైల్వే ఉద్యోగులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ నందు ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా గిద్దలూరు రైల్వే స్టేషన్ నందు చేరినప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు ఒకటిన్నర సంవత్సరం ఎనలేని సేవలను అందించారని, డ్యూటీని సక్రమంగా నిర్వర్తించే వారిని, పేద వారికి సహాయం చేసే గుణం కలిగిన దాత అని, మంచి మనసున్న వ్యక్తి అని, సౌమ్యుడు అని, గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అభివృద్ధి కోసం ఆయన తన వంతు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, తోటి సిబ్బందితో కలిసి మెలిసి పని చేసేవాడని, అల్తాఫ్ హుస్సేన్ లాంటి మంచి వ్యక్తి బదిలీ కావడం చాలా భాధాకరంగా వున్నా ఆయన గుంతకల్ డివిజన్‌లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని దేవున్ని కోరుకుంటున్నామని వారు అన్నారు. గిద్దలూరు, నంద్యాల రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు. సన్మానం అనంతరం అల్తాఫ్ హుస్సేన్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్‌లోని అన్ని శాఖల ఉద్యోగస్తులు, ఆర్పిఎఫ్ ఎస్ఐ పిచ్చిరెడ్డి, కానిస్టేబుల్ శేషయ్య, నాయబ్ రసూల్, ఎన్ఆర్‌కె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజ ప్రతిష్ట వార్షికోత్సవం





దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద గుడిపాడు గ్రామంలో వెలసి ఉన్న వేణుగోపాల స్వామి ధ్వజ ప్రతిష్ట వార్షికోత్సవం కళ్యాణ మహోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. అర్చక స్వామి నంద్యాల నరసింహచార్యుల పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. గ్రామానికి చెందిన పరుచూరి రామలింగయ్య సుబ్బరత్నమ్మ దంపతులు పరుచూరి సత్యనారాయణ లక్ష్మీ కుమారి దంపతులు వారి సోదరులు స్వామి వారికి నూతన గరుడ వాహనం చేయించారు. సాయంత్రం స్వామి వారికి గరుడ వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గోపాలుని రాధాకృష్ణమూర్తి తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గర్భిణీలు పోషక ఆహారం తీసుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని జమ్మలమడక అంగనవాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలు తయారుచేసిన పౌష్టికాహార పక్షోత్సవాల 'లోగో' ను ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్.పార్వతి ఆవిష్కరించారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, డ్వాక్రా మహిళలు, పిల్లలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్వైజర్ పార్వతి లబ్ధిదారులు స్వయంగా పోషణ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం, తీవ్రమైన పోషకాహార లోపం ఎలా వస్తుంది, వచ్చిన వారిని మెడికల్ ఆఫీసర్‌కు ఎలా రిఫర్ చేయాలి ,అతి తీవ్ర పోషకాహార లోపం, ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే ఎన్ఆర్‌సికి తీసుకొని వెళ్లాలని,అక్కడ అందించే వైద్యం, సహాయం గుర్చి వివరించారు. మహిళ గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరములు నిండే వరకు తల్లి బిడ్డకు అందే పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్య సంరక్షణ, అంగన్వాడీ కేంద్రంలో సరఫరా చేసే పోషకాహారంలో ఉండే పోషకాలను గుర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.సురేష్ రెడ్డి, ఆశ వర్కర్ ఎం.వెంకట సుశీల, అంగన్వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, నాగమల్లేశ్వరి, వెంకటలక్ష్మి, కోటేశ్వరి, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, డ్వాక్రా సభ్యులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పెరిగిన విద్యార్థుల నైపుణ్యాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క నైపుణ్యాలు గణనీయంగా పెరిగాయని చీరాల డివిజన్ ఉప విద్యాధికారి గంగాధర్ అన్నారు. తిమ్మాయపాలెం ఎస్సీ పాఠశాలలో గురువారం ఘనంగా వార్షికోత్సవం నిర్వహిం చారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా చీరాల డివిజన్ ఉప విద్యాధికారి గంగాధర్ పాల్గొన్నారు. డిప్యూటీ డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు యొక్క నైపుణ్యాలు గణనీయంగా పెరిగాయని ఈ పాఠశాల నుంచి ఐదో తరగతి పూర్తి చేసుకుని వెళ్లే విద్యార్థులు అందరూ కూడా దగ్గర్లో ఉన్న జడ్పీహెచ్ఎస్ తిమ్మాయపాలెం పాఠశాలలో నమోదుకావాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అందించే ప్రతి ప్రభుత్వ ఫలాన్ని కూడా ప్రతి విద్యార్థి అనుభవించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాల కన్నా ముందుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిలో విద్యార్థులను చేర్చుకోవడానికి విద్యార్థుల గృహాలు సందర్శించడం అభినంద ీనియమన్నారు. అదే విధంగా పాఠశాలకు అనేక విధాలుగా సహకరించిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి దంపతులను సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ రావు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రమణారెడ్డి, కాంప్లెక్స్ చైర్మన్ గంగాధర్, సిఆర్‌పి రమేష్, పాఠశాల ఉపాధ్యా యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఒకరి మృతి



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని చినగానిపల్లెలో కుటుంబ కలహాల నేపథ్యంలో ఖాసిం వల్లి (35) ఇంటి బయట ఉన్న వేపచెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు. రోజు వారి కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటాడు. స్థానికులు ఎస్సై కోటేశ్వరరావుకు సమాచారం అందించారు. ఆయన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## నిఘా నీడలో రథంబజార్



బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: నేరాలను అదుపు చేసేందుకు పట్టణ సీఐ కె రాంబాబు నడుంబిగించారు. డి.ఎస్.పి గోగినేని రామాంజనేయులు ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో ప్రధాన కూడలి రథం బజార్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. ప్రధానంగా స్వామివారి నూతన రథం,పాత రథం లు రహదారులపై ఉండడంతో ఏటువంటి చిన్నపాటి ప్రమాదాలు జరగకుండా చూసేందుకు కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణ చేసేలా ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. సీసీ కెమెరా ఏర్పాటుతో దొంగతనాలకు నేరాలు చేయడానికి దొంగలు భయపడతారు అని తెలిపారు. పట్టణంలోని ప్రధాన కూడలిలో ఉన్న దుకాణదారులు సీసీ కెమెరాలు స్వతంత్రంగా ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## ఆస్తి పన్ను బకాయి చెల్లింపు పొడిగింపు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పురపాలక సంఘ పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థల పన్ను 2024-25 వరకు గల బకాయిలు ఈ నెలాఖరులోపు ఏక మొత్తంగా చెల్లిస్తే వడ్డీలో 50శాతం రాయితీని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ గురువారం జి.ఓ.ఎంఎస్ నం.66 ని జారీచేసినందున పన్ను బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయిలను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారు చెల్లించే పన్ను పై గల వడ్డీలో 50 శాతం రాయితీని గత మార్చి నెలలో కల్పించిందని అయితే కల్పించిన అవకాశము ఆర్థిక సంవత్సరము ముగింపునకు 6 రోజుల వ్యవధి ఉండగా అందులో ఉగాది, రంజాన్ పండుగల వల్ల శెలవు ఉన్నందున చాలా మంది చెల్లింపుదారులు సదరు అవకాశమును వినియోగించు కోలేకపోయారనే కారణముచే తిరిగి ఈ నెల (ఏప్రిల్)ల్లో కూడా నెలాఖరు వరకు సదరు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసియున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఆస్తి పన్నును ఏప్రిల్ 30 నాటికి ఏక మొత్తంగా చెల్లిస్తే పన్నులో 5శాతం రాయితీని కల్పిస్తూ సదరు అవకాశమును ఏప్రిల్ 30 వరకు ఏక మొత్తంగా చెల్లించి ఆస్తి పన్నులో 5శాతం రాయితీ పొందవలసిందిగా కోరుచూ,పన్ను చెల్లింపు దారులకు సౌలభ్యంగా ఉండుటకు గాను పురపాలక సంఘ కార్యాలయము లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడమైనదని, సదరు కౌంటర్లు ప్రభుత్వ శెలవు దినములలో కూడా ఉదయం గం 9.00 ల నుండి సాయంత్రం గం 6.00 వరకు ఉండునని తెలియజేస్తూ, కావున పట్టణ ప్రజలు ప్రభుత్వం కల్పించిన 50శాతం రాయితీ, 5శాతం రాయితీలను ఉపయోగించుకొని పన్నులను. చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు.



## విజయ్‌కుమార్‌కు కృష్ణకిషోర్ ఘననివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన సగినాల విజయ్ కుమార్ గత బుధవారం జరిగిన బైక్ ఆక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడి మృతి చెందటం పట్ల, గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు స్థానిక నాయకులు నివాళులర్పించారు.

## కరేడులో పోషణ పక్వాడ కార్యక్రమం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: సిడిపిఓ టి.అరుణ ఆదేశాల మేరకు ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని కరేడు ఇందిరానగర్ కాలనీ, ఉలవపాడు సెక్టార్-1 అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్వైజర్ల అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆహార వైవిధ్యం, తల్లిపాలు, పోషకాహార పద్ధతులపై గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కె.అంజమ్మ, ఎన్.నాగలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



దర్శి,మేజర్‌న్యూస్: అద్దంకి రోడ్డు శివాలయం గుడి వాస్తవ్యులు మానవతా దృక్పథంతో దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంను నల్లబోలు చిన్న పుల్లయ్య, నల్లబోలు రాంబాబు, నల్లబోలు సుకన్య, మణికంఠ, వెంకట స్వప్న, నిర్వాహకులు పాల్గొన్నారు.

# విత్తనాల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలో శ్రీలక్ష్మి బాలాజీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంపై వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం గుంటూరు అధికారులు బాల భాస్కర్ సహాయ సంచాలకులు జి.మోహన్ కుమార్ స్థానిక వ్యవసాయ శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు కంపెనీల పత్తి విత్తనాలు బయో సీడ్స్ అమర్ బయోటెక్ టెర్ర అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ రాసి సీడ్స్ నూజివీడు సీడ్స్ శ్రీ సత్య అగ్రి బయోటెక్ కంపెనీల విత్తనాల నమూనాలను నాణ్యత ప్రమాణాలు కలిగి ఉన్నాయా లేదా అని హెర్బిసైడ్ టోలరెన్స్ పరీక్షలు నిర్వహించారు. ఆ దుకాణంలో



పరీక్షలు నిర్వహించిన అన్ని కంపెనీల విత్తనాలు నమూనాలు సక్రమంగా ఉన్నాయని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా నాసిరకం విత్తనాలను రైతులకు విక్రయించిన కల్తీ రకం విత్తనాలు విక్రయించిన అలా విక్రయించిన దుకాణాలపై కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఇతనికీలో సాంకేతిక వ్యవసాయ శాఖ అధికారి రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ ఒంగోలు వారు స్థానిక అధికారి నీరజ పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత: సిఐ

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జేపీ చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను ఉద్దేశించి రాచర్ల పోలీస్ స్టేషన్‌లో గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య ఎస్సై కోటేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సిఐ రామకోటయ్య వివరాలు వెల్లడించారు. మొత్తం 200 మందికి పైగా పోలీసు సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటు రాచర్ల మీదుగా అటు అంబవరం మీదుగా వచ్చే వాహనాలకు ఆలయ సమీపంలో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అక్కడి నుంచి భక్తులను ఆటోలలో ఉచితంగా ఆలయం వద్దకు చేర్చడం జరుగుతుందని దర్శనం అనంతరం తిరిగి పార్కింగ్ స్థానాల వద్దకు చేర్చడం జరుగుతుందని



అన్నారు. అలానే శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామికళ్యాణం రోజున ప్రత్యేకంగా భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలానే గుండంలో స్నానమాచరించేందుకు నిబంధనలు మేరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా పోలీసులకు సహకరించాలని సిఐ రామకోటయ్య విజ్ఞప్తి చేశారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ వేసవి కాలం ప్రారంభై ఎండలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య అన్నారు. అక్కాయ్యపాలెం గ్రామపంచాయతీ పరిధిలో రామాపురం వెళ్లే దారిలో మన్నం ఫ్రైడ్ అపార్ట్మెంట్స్ ఎదురుగా 'చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాలకొండయ్య మాట్లాడుతూ వేసవి కాలంలో రోడ్డుపైకి ప్రయాణించే వాహనదారులు అవసరాన్ని గుర్తించి ఈచలివేంద్రం



ఏర్పాటుకు ముందుకు రావడం గొప్పవిషమన్నారు. కార్యక్రమంలో పులి వెంకటేశ్వర్లు, జంగిలి రాముడు, ఆవుల అశోక్, చంద్ర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్‌పిజి చర్చి 37వ ప్రతిష్ట వార్షికోత్సవం




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గోపాలుని పల్లె సెయింట్ జాన్ మేరీస్ ఎస్‌పిజి చర్చ్ 37వ ప్రతిష్ట వార్షికోత్సవ కార్యక్రమం గురువారం సంఘ కాపరులు రెవరెండ్ బి.రమేష్, రెవరెండ్ బీజేపీ జయానందంల ఆధ్వర్యంలో సంఘ సభ్యులంతా కుటుంబాల వారిగా చేరి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టారాదన కోత పండుగా ఆరాధన కార్యక్రమాన్ని నిర్వహించి ఒక్కొక్క కుటుంబానికి ప్రత్యేకమైన ఆశీర్వాదాలను అందజేయడం జరిగింది. వార్షికోత్సవ కోత పండుగ ఆరాధన సందర్భంగా సంఘ కాపరులు మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సంఘ సభ్యులు కుటుంబాలు అన్ని కలిసి కోత పండుగ ఆరాధనలో పాల్గొని ప్రత్యేక దీవెనలు అందుకోవడం జరిగింది.

## కలెక్టర్‌ను కలసిన ఆర్యవైశ్య నాయకులు



దర్శి, మేజర్‌న్యూస్:జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆర్యవైశ్య నాయకులు గురువారం కలిశారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్‌తో కలసి ఈ నెల 16న పీసీ పల్లి మండలంలోని పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, ఈ కార్యక్రమానికి కలెక్టర్‌ను ఆహ్వానించారు. జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు కలెక్టర్‌ని ఆహ్వానించారు ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపుతి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు భాను ప్రకాష్, కార్పొరేషన్ ఛైర్మన్ రాకేష్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# పల్లెకుపోదాంలో బిజెపి శ్రేణులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు గావ్ చలో అభయాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమం భారతీయ జనతా పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు ఆధ్వర్యంలో గిద్దలూరు మండలము నల్లగట్ల గ్రామంలో గ్రామ ప్రజలతో కలసి వారికి అందుతున్న కేంద్ర పథకాలు గురించి తదితర పథకాల గురించి వివరించారు. అంతే కాకుండా అదే గ్రామంలో ఉన్న అంగన్వాడీ స్కూల్‌ను సందర్శించి పిల్లలకు అందుతున్న ఆహార సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగింది. అంతే కాకుండా అదే గ్రామంలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్‌ను సందర్శించి పిల్లలకు అందుతున్న పోషక ఆహారం గురించి పిల్లల హాజరు గురించి పిల్లలకు మంచి ఆహారం అందించాలని, మంచి చదువు అందించాలని అధ్యాపకులను కోరారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ రాచర్ల కాసులు, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థిమిత్ర కిట్లుకు వసతులు పరిశీలన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీచేస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు స్టాక్ పాయింట్ మండల కేంద్రమైన సిఎస్‌పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గదులను గురువారం మార్కాపురం డివిజన్ ఉపవిద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావు, సర్వశిక్ష అభియాన్ సియంఓ సోనీరూత్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిమిత్ర కిట్లు నిల్వచేయు గదులను పరిశీలించి పుస్తక సామాగ్రి భద్రపరచడానికి గదికి తలుపులు కిటికీలు పరిశీలించి అదేవిధంగా చెదలుపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు సిబ్బంది విద్యార్థిమిత్ర కిట్లు స్టాక్ పాయింట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సకాలంలో పంపిణీ చేయడానికి తగినచర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి చంద్రమౌళీశ్వరరావు, సర్వశిక్ష అభియాన్ సియంఓ సోనీరూత్, ఎంఇఓ జె.ప్రసాదరావు, యంఐయస్ దీప్తి, సిఆర్పీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఉద్యోగులకు పోస్టింగ్ ఆర్డర్లు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో అంగన్వాడి టీచర్లు, ఆయాల పోస్టింగ్ ఆర్డర్ కాపీలను శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాలల శారీరక, మానసిక అభివృద్ధి, పోషణ కోసం అంగన్వాడి కేంద్రాల భూమిక ఎంతో కీలకమని అన్నారు. అంగన్వాడి సిబ్బందిగా నియమితులైన టీచర్లు, ఆయాలు సమాజంలో ఒక కీలకమైన బాధ్యతను నిర్వర్తించనున్నారని, వారు తమ సేవల ద్వారా గ్రామీణ పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమయ పాలన పాటించి బాధ్యతగా విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరోజని, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.










# ఒంగోలులో దామచర్ల పర్యటన

**పోలేరమ్మ, అంకమ్మతల్లి, పోతురాజుస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం**

**యూనికేర్ హోమియోపతి హాస్పిటల్ ప్రారంభం**

**14, 15 డివిజన్లలోని కుటుంబ సాధికార సభ్యులతో సమావేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ గురువారం ఒంగోలులో పర్యటించారు. పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని 10వ డివిజన్ ఎస్.అగ్రహారం నందు పోలేరమ్మ తల్లి, అంకమ్మ తల్లి, పోతురాజుస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొన్నారు. ముందుగుగా నిర్వహకులు దామచర్లకు సాదర స్వాగతం పలికారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన విగ్రహ ప్రతిష్ట, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం 60అడుగుల రోడ్డులో గుప్తాస్ కాంప్లెక్స్‌లో యూనికేర్ హెూమియోపతి హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ నుండి ఒంగోలు నగరంలోని పార్టీ కార్యాలయంలో 5వ క్లస్టర్‌లోని 14, 15 డివిజన్‌లలోని కుటుంబ సాధికార సభ్యులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమా వేశంలో పాల్గొని వారికి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట పార్టీ ముఖ్యనేతలు ఉన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా విజయవాడ నుండి ఆర్ అండ్ ఆర్, వాటర్ రిసోర్స్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాల కృష్ణ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. పూల సుబ్బ య్య వెలిగొండ ప్రాజెక్టుకు సంబందించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలకు సంబంధించిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేయుటకు కార్యచరణ రూపొందించాలని సూచించారు. ప్రాజెక్టు ద్వారా జులై2026 నాటికి సాగునీరు, త్రాగు నీరు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ క్రింది నిర్దేశంచుకున్న లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు స్టేజి-1కు సంబంధించి ఇంకనూ సేకరించవలసిన భూమిని ఏప్రియల్ మాసాంతానికి పూర్తి చేయాలి, ప్రాజెక్టు ప్రభావిత ముంపు గ్రామ నిర్వాసితులకు పునరావాసం, పరిహారం చెల్లించుటకు, ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో సౌకర్యాల కల్పనను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో చీఫ్ ఇంజనీరు, ప్రాజెక్టు, ఒంగోలు, స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), ఒంగోలు, సూపరింటెండెంటింగ్ ఇంజనీరు, ప్రాజెక్టు, ఒంగోలు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు (భూసేకరణ), మార్కపురం, కంభం యూనిట్లు వారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మార్కాపురం, కంభం డివిజన్లు మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పొట్టిశ్రీరాములు ఉత్సవాలకు మంత్రి స్వామి ఆహ్వానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 16న పీసీ పల్లి మండలంలో జరిగే అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి ఆర్యవైశ్య నాయకులు తూర్పు నాయుడు పాలెంలోని క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, ప్రకాశం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మార్కాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జునరావు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



# రెవెన్యూ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్:క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల్ క్రిష్ణతో కలసి ఆర్డీఓలు, తహసిల్దార్లు, మండల సర్వేయర్లతో సమావేశమై రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, క్షేత్రస్థాయిలో పరిష్కారం కోసం వచ్చిన రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా మండల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్, తహసిల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో, పిజిఆర్ఎస్‌లో వచ్చిన రెవెన్యూ అంశాలకు సంబంధించిన ఆర్జీల పరిష్కారానికి తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంతే కాకుండా సమస్య పరిష్కారం సకాలంలో చూపాలని సూచించారు. రెగ్యులరైజేషన్ స్కీం2025 ప్రక్రియపై తహసిల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఉన్న రెవెన్యూ సమస్యల వివరాలను సంబంధిత తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ ఆడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మిప్రసన్న, జిల్లాలోని అన్నీ మండల తహసిల్దార్లు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.





## డా.జి.కె.మోహన్‌రెడ్డికి డాక్టరేట్ ప్రదానం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా.జి.కె.మోహన్ రెడ్డికి చిత్తూరు జిల్లా కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డా.ఎం.దొరస్వామి సైకాలజీ విభాగంలో డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. శ్రీవెంకటేశ్వర యూనివర్సిటికు చెందిన సైకాలజీ ప్రొఫెసర్ డా.ఐ.వి.రమణారెడ్డి పర్యవేక్షణలో డాక్టర్ జి. కె.మోహన్ రెడ్డి పర్సనాలిటీ ఫ్యాక్టర్స్ అడ్జస్ట్మెంట్ అండ్ లోకస్ ఆఫ్ కంట్రోల్ యమాంగ్ ది విజువల్లి ఇంపైర్డ్ చిల్డ్రన్ అనే అంశంపై తన పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దృష్టిలోపంగల విద్యార్థిని, విద్యార్థులు వారి వ్యక్తిత్వ లక్షణాలు,వైఖరి, పద్ధతి, ధోరణి,యోగ్యత, అభిరుచి, క్రమశిక్షణ,సామర్థ్యం మొదలగు లక్షణాలలో ఎటువంటి దృష్టిలోపం లేని విద్యార్థులతో సమానంగా, కొంత మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు.

## ఎస్ఐని కలసిన వైస్ ఎంపిపి



ముండ్లమూరు మేజర్‌న్యూస్: ముండ్లమూరు ఎస్.ఐ కె.కమలాకర్ బుధవారం ఉద్యోగ బాధ్యతలు చెపట్టారు. ఆయనను మండల టిడిపి నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలి శారు. మండల వైస్ యంపిపి వేముల జానకి రామయ్య, మండల టిడిపి అధ్య క్షులు కూరపాటి శ్రీను, మాజీజడ్‌పిటిసి నాగరాజు,కిలారి ఆంజనేయులు, కాటూరి గురవయ్య, గంగినేని రామాంజనేయులు తదితరులు ఎస్.ఐని కలి శారు. అనంతరం ఎస్.ఐ కమలకర్‌ని శాలువా, పూలమాలతో సన్మానించారు.

## గెలుపోటములను సమానంగా స్వీకరించాలి: ఎస్పీ

**జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీ ఆవిష్కరణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఈ నెల 14 తేదీన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా భీమ్ సేవా సమితి, భీమ్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు, మంగమూరు రోడ్డులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 3 తేది నుండి 13 వరకు జరుగుతున్న క్రికెట్ పోటీల కప్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలను ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్‌లో 40 జట్లు పాల్గొన్నాయి. ముందుగా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆ మహనీయుని చిత్రపటానికి ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు జిల్లా ఎస్పీ క్రికెట్ ఆడారు. అత్యుత్తమ క్రీడాస్ఫూర్తితో, తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా ఎస్సై అనిత, దాసరి కోటేశ్వరరావు, యం. ఆదినారాయణ, షిర్డీ సాయి బాబా స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల విద్యార్థినులకు శక్తి యాప్‌పై అవగాహన సదస్సు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని డాక్టర్. ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్ – టెక్నాలజీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలలోని విద్యార్థినిలకు శక్తి యాప్ గురించి మహిళా పిఎస్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తీ యాప్ ఆవశ్యకత, వినియోగం గురించి వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడిం దన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినిలు యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ అను ఆప్షన్ ఎంచుకుంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు. యాప్ లో మహిళలకు అవసరమైన సమాచారం పొందుపరచబడి ఉందన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్, అత్యవసర ఫోన్ నెంబర్లు, దగ్గరలోని పోలీస్ స్టేషన్, కార్యాలయాల వివరాలు వారి ఫోన్ నెంబర్ ఉన్నాయన్నారు. సఖి ఒన్ స్టాప్ సెంటర్ అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. మహిళల పిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శక్తీ బృందం ఎస్ఐ పి.జనార్ధన్ రావు, ఉమెన్ ఏ.ఎస్.ఐ ఎల్.లక్ష్మీరాజ్యం, కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



## కోర్టు ఆదేశాల మేరకు నడుచుకోవాలి: బాపట్ల సిఐ

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణ చుట్టుపక్కల గ్రామాలలోని ప్రైవేట్ బ్యాంక్ లు, మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపార నిర్వాహుకులతో బాపట్ల పట్టణ, రూరల్, రూరల్ సర్కిల్ సిఐ లు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణలు గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాలలోని ప్రైవేట్ బ్యాంక్ ల మేనేజర్ లు, మైక్రో ఫైనాన్స్, ఫైనాన్స్ వ్యాపారాల నిర్వాహుకులు, ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ లతో సమావేశం నిర్వహించి ఫైనాన్స్ వసూళ్ల పేరుతో లోన్స్ తీసుకున్న వాళ్ళను వేదింపులకు గురి చేకూడదని తెలిపారు. రుణగ్రహీతలు తీసుకున్న లోన్స్ సకాలంలో చెల్లించక పోతే నిబంధనల మేరకు వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పలు ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు పై పలు ఆరోపణలు వస్తున్నందున, ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు తప్పకుండా చట్ట బద్ధముగా కంపెనీ నిబంధనలను పాటించాలన్నారు. రుణగ్రహీతలను ఎలాంటి వేదింపులకు గురి చేయరాదన్నారు. కంపెనీ ద్వారా లీగల్ గా నోటీసుల అందజేసి కోర్టు జారీచేసే ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించి రుణగ్రహీతలను ఇబ్బందులకు గురిచేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి: సిపిఐ



కనిగిరి, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సామూహిక దీక్ష కార్యక్రమాన్ని సిపిఐ కనిగిరి డివిజన్ సమితి చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ నేటికీ ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డుల కోసం పోరాటం జరుగుతుంది అంటే నేటి పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమ న్నారు. చాకిరాల రోడ్డులో నిర్మించిన దాదాపు 1286 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. మండలం లోని ఈదరవాగు ప్రాంతం అజీస్ పురంలో రెవిన్యూ సర్వేనెంబర్ 541లో నివాసముంటున్న 40 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి తక్షణమే ఇంటి నిర్మాణాలు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. కనిగిరిలోని పొగాకు బోర్డు వద్ద నివాసాలు ఏర్పాటు చేసుకున్న 150 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రామాంజి, కరుణానిధి, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సిఎస్ పురం మండల కార్యదర్శి యస్‌కే వై.పెదమస్తాన్, జూపల్లి కోటేశ్వరరావు, ఏఐటియుసి నాయకులు షేక్ యాసిన్, కాశిం పీరా, పుట్టా సుబ్బారావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఆర్. అంజమ్మ, జి.తిరుపాలు, జి.రమణయ్య, సయ్యద్ షరీఫ్, అంకమ్మ, సూరిబాబు, కనమర్ల కృష్ణారెడ్డి, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరావు మృతదేహానికి పోస్టుమార్టం



దర్శి, మేజర్‌న్యూస్: మండలం లోని పెద్ద ఉయ్యాల వాడ గ్రామానికి చెందిన నాగండ్ల వెంకటరావు 25 రోజులు క్రితం మృతి చెందారు. ఆయన మృత దేహాని బంధువులు పుడ్చారు. తన భర్త మృతిపై అనుమానంగా ఉందని, దీనిపై విచారణ చేయాలని మృతుని భార్య ప్రమీల స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు ఎస్ఐ యం.మురళీ కేసు నమోదు చేశారు. మృతదేహాని గురువారం బయటకు తీసి పోస్ట్ మార్టం నిర్వహించారు. ఒంగోలు రిమ్స్ వైద్యులు, అధికారులు సమక్షం లో పోస్ట్ మార్టం నిర్వహించారు.

# బిఇసిలో మూడు రోజుల రియాక్ట్ బూట్ క్యాంప్ కార్యశాల ప్రారంభం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 10 నుండి 12 తేదీల లో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బి-టెక్ మూడవ సంవత్సరం విద్యార్థులకు రియాక్ట్, మాంగో డిబి, ఎక్స్ప్రెస్, రియాక్ట్, నోడ్ జెఎస్ స్టాక్ ఉపయోగించి ఆధునిక వెబ్ అప్లికేషన్‌లను నిర్మించడంలో ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించాడనికి కార్యశాలను ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభ కార్యక్రమం లో కళాశాల సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ వెబ్ అప్లికేషన్ తయారీ లో ఆధునిక నైపుణ్యాలు పెంచుకోవడంలో ఈ కార్యశాల ఎంతైనా ఉపయోగపడుతుందనీ తెలిపారు. బిటెక్ చదివే సమయంలో, ఉద్యోగాలలోకి వెళ్ళినపుడు కావలిసిన నూతన వెబ్ అప్లికేషన్ తయారీ విధానం తెలుసుకోవడం వలన ఉద్యోగ జీవితం సులభతరం అవుతుందని సెక్రటరీ మానం నాగేశ్వరావు విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమం లో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎన్. రమాదేవి మాట్లాడుతూ రియాక్ట్ ఫండమెంటల్స్ ను నేర్చుకోవటంలో రూటింగ్ నిర్వహించటంలో నైపుణ్యాలను ఈ కార్యశాలలు అందచేస్తాయని పేర్కొన్నారు. రిసోర్స్ పర్సన్ శ్రీధర్ జమ్మలమడక మాట్లాడుతూ రియాక్ట్, ఎం ఈ ఆర్ ఎన్ స్టాక్ వంటి నైపుణ్యాలు నేర్చుకోవటం ద్వారా వెబ్ అప్లికేషన్ డిజైన్ సులభం అవుతుందని తెలిపారు. బి-టెక్ విద్యార్థులకు వెబ్ అప్లికేషన్ తయారీ లో ఉండే మెళుకువలు నేర్చుకోవడం లో ఈ కార్యశాలలు సహకరిస్తాయని ఆచార్యులు డా. ఎన్ సుధాకర్ వివరించారు. అప్లికేషన్లను ఇంటిగ్రేట్ చేయటంలోను, పూర్తి-స్టాక్ క్రూడ్ యాప్‌ను నిర్మించటంలోను ఈ కార్యశాలలు దోహదం చేస్తాయని కంప్యూటర్ సైన్స్ శాఖాధిపతి డా. ఎం రాజేష్ బాబు విద్యార్థుల కు తెలిపారు. కార్యక్రమ లో విభాగం సిబ్బంది డా. కె. మణి దీప్, జె కుమార రాజా, టీ. నాగార్జున, ఎన్. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చావలిలో పోషక పక్వాడ్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: గర్భిణీలు,బాలింతలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి తెలియజేశారు. గురువారం మండలంలోని చావలి గ్రామంలో పోషక పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్యపరమైన విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచనలను పాటించాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రణాళికలు సిద్ధం చేసేందుకు కృషి చేయాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం శ్రీవిఠలేశ్వర వి ఓ మొహమ్మద్ గ్రూపుసమావేశం గురువారం నిర్వహించారు. 2025-2026 వార్షిక రుణ మరియు జీవనోపాదుల ప్రణాళికలు సిద్ధంచేసే క్రమంలో ఎన్యూమరేటర్లు సర్వేచేస్తూ ఉండగా ఈ మిటింగ్‌కు రాష్టస్తాయి సెర్ప్ పిఈలు, బాపట్ల జిల్లా పర్యవేక్షణా అధికారులు కాబోతు అమూల్య కుమార్, మరియు లుక్కా వాల్మీకి పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించి సూచనలు సలహాలు ఇవ్వటం జరిగింది. కార్యక్రమం లో జిల్లా స్త్రీనిధి ఏ జి ఎమ్ నాగబాబు, వేమూరు క్లస్టర్ ఏసీ రమేష్ బాబు,స్థానిక మండల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామంలో శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉండాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో అల్లర్లను పక్కనపెట్టి శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలందరూ పట్టుబడి ఉండాలని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు సూచించారు. ఇటీవల గవినివారిపాలెంలో జరుగుతున్న అల్లర్లను దృష్టిలో పెట్టుకుని పోలీసులు రెవెన్యూ అధికారుల సమక్షంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఇటీవల జరిగిన హత్యయత్నం కేసులో ఇరువర్గాలకు చెందిన బంధువులను, గ్రామస్తులకు ఆర్డిఓ డిఎస్పి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ మహమ్మద్ మొయిన్, తహసిల్దార్ గోపికృష్ణ, రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్ యాదవ్, గ్రామ పెద్దలు, పోలీసు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు: సిఐ రాంబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: ర్యాగింగ్ పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ కె రాంబాబు అన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, సోషల్ మీడియా వల్ల అనర్ధాలపై గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. సిఐ రాంబాబు మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల మనోవేదనతో కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యల జరగడంతో ప్రభుత్వాలు కఠిన చట్టాలు చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.